గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు కృషి

మాణిక్యపురంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న వంశీధర్‌రెడ్డి

లింగాలఘనపురం, ఫిబ్రవరి 28 : మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తున్నట్లు జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పటేలుగూడెం, లింగాలఘనపురం, వనపర్తి, మాణిక్యపురంలో ఎంపీ పసునూరి దయాకర్ నిధుల నుంచి రూ.24 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను బుధవారం ఆయన ప్రారంభించారు. వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ జీడికల్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమాల్లో సొసైటీ చైర్మన్ మల్గ శ్రీశైలం, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, గోలి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు దూసరి గణపతి, నాయకులు బోయిని రాజు, శేఖర్‌రెడ్డి, సోమిరెడ్డి, గుర్రం బాలరాజుగౌడ్, చౌదరపెల్లి విజయభాస్కర్, పెండ్లి కరుణాకర్, డాక్టర్ సుధీర్, కుమారస్వామి, ఉంగరాల శ్రీధర్, దర్శన్‌రెడ్డి, రాజు, ఏదునూరి వీరన్న, ఎడ్ల రాజు, కేమిడి యాదగిరి, కారంపురి చంద్రయ్య పాల్గొన్నారు.

దేవాదుల ద్వారా చెరువులు నింపాలని వినతి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రఘునాథపల్లి, ఫిబ్రవరి 28: దేవాదుల కాల్వల ద్వారా మండలంలోని చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపి పంటలకు నీరందించాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మంహేదర్, జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై బుధవారం తహసీల్దార్ యుగేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు తీవ్రమవడంతో భూగర్భ జలాలు మూడు మీటర్ల లోతుకు పడిపోయాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పంటలకు సాగునీరందించి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. కుర్చపల్లి, మల్లంపల్లి చెరువులకు దేవాదుల కాల్వ ద్వారా నీరందించాలని సూచించారు. గతంలో వడగండ్ల వానతో వేలాది ఎకరాల పంట నష్టం జరిగినా నేటికీ పరిహారం ఇవ్వలేదని మహేందర్ ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు శాగ సాంబరాజు, రవి, ఐల్లయ్య, రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

'వనరులు కొల్లగొడితే సహించం'

దేవరుప్పుల, ఫిబ్రవరి 28: సహజ వనరులను ఎవరైనా కొల్లగొడితే సహించమని బీజేపీ మండల అధ్యక్షుడు కాసాని సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ధర్మాపురం శివారు వానకొండయ్య లక్ష్మీనర్సింహస్వామి వెలసిన దేవునిగుట్టపై క్వారీ ప్రారంభానికి కాంట్రాక్టర్ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దేవుని గుట్టపై సర్వే నంబర్ 37లో 2022లో 4.25 హెక్టార్లను 25ఏళ్ల పాటు రోహిత్ మినరల్స్ అనే కంపెనీ లీజుకు తీసుకుందన్నారు. నాటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు క్వారీ పనులు జరుగకుండా ఆపారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి పనులు ప్రారంభించేందుకు సదరు కాంట్రాక్టర్ ఇటీవల యత్నించగా స్థానికులు అడ్డుకున్నారని తెలిపారు. తిరిగి ప్రారంభించాలని చూస్తే బీజేపీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామన్నారు. ఇప్పటికే పూజారితోపాటు కడవెండికి చెందిన అనేక మందిపై కేసులు పెట్టగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. కేసును బేషరతుగా కాంట్రాక్టర్ ఉపసంహరించుకోవాలన్నారు.

ఇంటర్ పరీక్షలు షురూ..

- జిల్లాలో మొత్తం విద్యార్థులు 4,610 మంది
- పరీక్షకు హాజరైన వారు 4,400
- 210 మంది విద్యార్థులు గైర్హాజర్

పాలకుర్తిలోని పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

జనగామ, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ) : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం జిల్లాలో ప్రారంభమయ్యాయి. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించిన మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా కేంద్రంలోని పలు సెంటర్లను కలెక్టర్ రిజ్వాన్‌బాషా ఆకస్మికంగా సందర్శించారు. జనరల్, ఒకేషనల్ విభాగాల్లో మొత్తం 4,610 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉంది. వీరిలో 4,400 మంది (95.44 శాతం) హాజరు కాగా, 210 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలో 18పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. జనరల్ విభాగంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష మొత్తం 3,335 మంది విద్యార్థులు రాయాల్సి ఉండగా, మొదటి రోజు 3,253 మంది హాజరు కాగా, 82 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగం పరీక్షకు 1,275 మంది హాజరు కావాల్సి ఉండగా, 1,147 మంది పరీక్షలు రాశారు. 128 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. కాగా, దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కాలేజీ పరీక్ష కేంద్రంలో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్న ఓ విద్యార్థిని తనిఖీ అధికారులు పట్టుకున్నారు.

కేంద్రాలను పర్యవేక్షించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 18పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్ష రాసేలా విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, హెల్త్ క్యాంపులు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన కలెక్టర్ స్క్వైబ్ విధానం ద్వారా పరీక్ష రాసే విద్యార్థినికి అందించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా టెలి మానస్ అనే 14416 టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. తనిఖీల్లో ఆయన వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరి శ్రీనివాస్, సెంటర్ ఇన్‌చార్జి సీపీవో ఇస్మాయిల్ ఉన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : ఇంటర్ పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా జరిగాయని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల(వెలుగు) ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మి తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షకు 255మంది విద్యార్థుల కుగానూ 250 మంది హాజరుకాగా, ఐదుగురు గైర్హాజరైనట్లు చెప్పారు. ఉదయం 9నుంచి 12గంటల వరకు పరీక్ష జరిగిందన్నారు. పరీక్ష సమయంలో 144సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు జరిగాయి. తెలుగు, సంస్కృతం, జీఎఫ్‌సీ సబ్జెక్టుల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. 192మంది పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా వీరిలో 175మంది హాజరయ్యారు. 17 మంది గైర్హాజరయ్యారని పరీక్షల నిర్వహణ అధికారి, కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ హుస్సేన్, ఎస్సై చెన్నకేశవులు సందర్శించారు. ఓ విద్యార్థి మాల్‌ప్రాక్టీస్ చేస్తుండగా అతన్ని బుక్ చేశారు. గురువారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్ష రాస్తారని ఆయన తెలిపారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : ఇంటర్ పరీక్షలు మండల కేంద్రంలో ప్రశాంతంగా జరిగాయని పరీక్షల చీఫ్ సూపరింటెండంట్ శాగంటి శ్రీనివాస్ తెలిపారు. మొదటి రోజు తెలుగు-1, సంస్కృతం-1 పరీక్షలకు 285 మంది విద్యార్థులు హాజరు కాగా, 10 మంది గైర్హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలను జడ్పీ సీఈవో అనిల్ కుమార్, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, తహసీల్దార్ అంజయ్య పరిశీలించారు.

జనగామలో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

దేవరుప్పుల పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు


బచ్చన్నపేట : విద్యార్థులతో ఉపాధ్యాయులు

మల్కాపూర్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ..

బచ్చన్నపేట/ చిల్పూరు, ఫిబ్రవరి 28 : బచ్చన్నపేట మండలంలోని ఆలింపూర్ యూపీఎస్, నారాయణపూర్ జడ్పీఎస్ఎస్‌లో, చిల్పూరు మండలం మల్కాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయంపాలన నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కార్యక్రమంలో హెచ్ఎం యాదయ్య, ఉపాధ్యాయులు కోటయ్య, జీవనకుమారి, మాధవి, కృష్ణకళ, ఆదేశ్, నర్సమ్మ, మంగ, రమణి, మమత, మల్కాపూర్‌లో హెచ్ఎం రవిబాబు పాల్గొన్నారు.

త్వరలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

బచ్చన్నపేట, ఫిబ్రవరి 28 : మాదిగల ఎస్సీ వర్గీకరణ కల త్వరలోనే నెరవేరుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణకు చట్టబద్ధత కోసం ఇప్పటికే సుప్రీంకోర్టులో ఏడుగురి సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం విచారణ ముగించిందని తెలిపారు. త్వరలోనే తీర్పు వెలువడుతుందని ఉపేందర్ అన్నారు. మార్చి 1న అమరవీరుల సంస్మరణ సభలు జరుపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆల్వాల నర్సింగరావు, పాకాల కుమార్, అనిల్, అంజయ్య, శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న జైన రమేశ్

జైన రమేశ్‌కు ఇంటర్నేషనల్ ఎక్స్‌లెన్సీ అవార్డు

జనగామ, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ) : 2022-23 సంవత్సరంలో వివిధ అంశాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా జనగామకు చెందిన ప్రాంతీయ చైర్మన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్‌కు ఉత్తమ ప్రాంతీయ చైర్మన్ ఇంటర్నేషనల్ ఎక్స్‌లెన్సీ అవార్డు దక్కింది. ఈ మేరకు మంగళవారం రాత్రి హనుమకొండలో జరిగిన కార్యక్రమంలో జీఏటీ ఏరియా లీడర్ దీపక్ భట్టాచార్య, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్‌రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, వెంకటేశ్వరరావు, విద్యాసాగర్‌రెడ్డి, చంద్రగిరి ప్రసాద్, నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్, కృష్ణ జీవన్ బజాజ్, కుర్రెముల యాదగిరి పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ

జనగామ, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణంలోని ధర్మకంచ జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు బుధవారం పరీక్ష కిట్లు అందజేశారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పదో తరగతి చదువుతున్న 47మంది విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్స్, జామెట్రీ బాక్స్, పాకెట్ పౌచులను మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున అందజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, ఎంఈవో రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు ఉడుగుల నర్సింహులు, అంజద్ పాషా, బొట్ల శంకర్ పాల్గొన్నారు.

నారాయణపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 28 : మండలంలోని నారాయణపూర్‌లో ఆర్‌వీఎం దవాఖాన సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 256మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రుక్మిణి, గాయత్రి, పంచాయతీ కార్యదర్శి దేవిప్రసాద్, కారోబార్ ప్రభాకర్ పాల్గొన్నారు.

క్రషర్‌ను పరిశీలించిన తహసీల్దార్

బచ్చన్నపేట, ఫిబ్రవరి 28 : బసిరెడ్డిపల్లి సమీపంలో నిర్వహిస్తున్న క్రషర్‌ను బుధవారం తహసీల్దార్ విశాలాక్షి పరిశీలించారు. బ్లాస్టింగ్‌లతో సమీపంలోని ఎస్సీ కాలనీలో ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో దీనిపై వివిధ పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. దీనిపై స్పందించిన తహసీల్దార్ ఆర్ఐ శ్రీనివాస్‌తో కలిసి క్రషర్ స్థలాన్ని పరిశీలించారు. విశాలాక్షి మాట్లాడుతూ క్రషర్‌పై పూర్తి వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

కలెక్టర్ రిజ్వాన్ బాషాతో టీఎన్‌జీవో సంఘం నాయకులు

కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీవోలు

జనగామ రూరల్, ఫిబ్రవరి 28: జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన షేక్ రిజ్వానా బాషాను టీఎన్‌జీవోల సంఘం నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోల సమస్యలను షేక్ రిజ్వానాబాషా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఖాజా షరీఫ్, కార్యదర్శి పెండెల శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు సానం రాజనర్సయ్య, కోశాధికారి ఎండీ హఫీజ్, ఉపాధ్యక్షులు సంపత్ కుమార్, రాంనర్సయ్య పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న గాలి తిరుపతి, టైలర్స్

బచ్చన్నపేట, ఫిబ్రవరి 28 : కేశిరెడ్డిపల్లిలో బుధవారం టైలర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీరప్ప ఆలయం వద్ద టైలర్స్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టైలర్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గాలి తిరుపతి, కనకయ్య, రాజయ్య, ఎల్లయ్య, బీరయ్య రాజు, మల్ల య్య, నర్సింగ్, అభయ్, సుధాకర్, కృష్ణ పాల్గొన్నారు.

మేరు కులస్తులను ఆర్థికంగా ఆదుకోవాలి..

పాలకుర్తి, ఫిబ్రవరి 28 : టైలరింగ్ వృత్తిపై ఆధారపడిన మేరు కులస్తులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కీర్తి రాజ్‌కమల్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో టైలర్స్ డే నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్‌కమల్ మాట్లాడారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమవెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం, మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ వాసు, మండల సహాయ కార్యదర్శి గూడూరు లెనిన్ పాల్గొన్నారు.

కు.ని శిబిరంలో పేషెంట్లతో వైద్యులు

27 మందికి కు.ని ఆపరేషన్లు

దేవరుప్పుల, ఫిబ్రవరి 28: జిల్లా కేంద్రంలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్)లో బుధవారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించారు. మండలం నుంచి 27మంది మహిళలు వెళ్లగా డాక్టర్ గోపాల్‌రావు ఆధ్వర్యంలో ట్యుబెక్టమీ ఆపరేషన్లు చేశారని చినమడూరు పల్లె దవాఖాన వైద్యాధికారి మనోజ్‌కుమార్ తెలిపారు. వైద్యాధికారి రవితేజ, శిరీష, సూపర్‌వైజర్ సంపూర్ణ, ఏఎన్ఎం సుజన, పద్మశ్రీ, భాను, ఆశవర్కర్లు లలిత, స్వప్న, అనూష, కవిత, అనిత పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్

కలెక్టర్‌ను సన్మానిస్తున్న పోకల జమున

జనగామ, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ) : జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ రిజ్వాన్‌బాషాను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలు, ఇప్పటి వరకు చేపట్టిన పనులపై కలెక్టర్‌కు వారు వివరించారు.


వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వధూవరులకు ఎమ్మెల్యే కడియం ఆశీర్వాదం

లింగాలఘనపురం, ఫిబ్రవరి 28 : నవాబుపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లంపెల్లి రమాదేవి-మహేందర్ కూతురు అఖిల(ధార్మిక) వివాహం గోవర్ధన్‌రెడ్డితో బుధవారం నెల్లుట్లలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు : ఎస్సై

తరిగొప్పుల, ఫిబ్రవరి 28 : గుడుంబా తయారు చేసినా, విక్రయించిన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్సై అయ్యల శ్వేత అన్నారు. బుధవారం మండలంలోని బొత్తలపర్రెకు చెందిన భూక్యా రంగమ్మ ఇంట్లో పోలీసులు తనిఖీలు నిర్వహించి 4లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. రంగమ్మపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఘనంగా తిరుగువారం పండుగ

తిరుగువారం వేడుకల్లో మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

స్టేషన్ ఘన్‌పూర్/చిల్పూరు, ఫిబ్రవరి 28 : కోరిన కోర్కెలు తీర్చే వన దేవతలైన సమ్మక్క సారలమ్మను కొలిచి తరించిన భక్తులు బుధవారం తిరుగువారం పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని తాటికొండ మల్లన్నగండి రిజర్వాయర్ వద్ద, ఇప్పగూడెం, కోమటిగూడెం, రంగరాయగూడెం, అక్కపల్లిగూడెం గ్రామాల పరిధిలోని ఇప్పగూడెం చింతగట్టు జాతర ప్రదేశానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారలకు మొక్కలు చెల్లించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, జాతర చైర్మన్ మహేందర్‌గౌడ్, ఇప్పగూడెం చింతగట్టు జాతర మాజీ చైర్మన్ మందపురం ఎల్లగౌడ్, జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, కత్తుల కట్టయ్య, మల్లేశం, మందపురం భాష, లింగనబోయిన వెంకటేశ్వర్లు, మందపురం శివాజీ పాల్గొన్నారు.

జాతర ఆదాయం రూ.1.81 లక్షలు

తాటికొండ శివారు మల్లన్నగండి వద్ద ఇటీవల జరిగిన సమ్మక్క, సారలమ్మ జాతర హుండీ ఆదాయం రూ. రూ.1.81 లక్షలు సమకూరినట్లు వైస్ ఎంపీపీ, జాతర కమిటీ గౌరవాధ్యక్షుడు చల్లా సుధీర్‌రెడ్డి, జాతర చైర్మన్ కోరుకొప్పుల మహేందర్‌గౌడ్ బుధవారం తెలిపారు. మాజీ ఉప సర్పంచ్‌లు మారపాక రాములు, జయపాల్, నాయకులు పొన్న శ్రీనివాస్, కట్టమల్లు, బాబురావు పాల్గొన్నారు.

చిల్పూరు మండలం లింగంపల్లి, చిల్పూరు, శ్రీపతిపల్లి, ఫత్తేపూర్-గార్లగడ్డతండాలో బుధవారం సమ్మక్క-సారలమ్మకు తిరుగువారం పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర కమిటీల బాధ్యులు మాట్లాడుతూ మేడారంలో నిర్వహించినట్లుగానే వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులు మొక్కులు చెల్లించారని తెలిపారు. లింగంపల్లి జాతర ఈవో చిందం వంశీ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకటి రవీందర్, మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఒగ్గు రవికి డాక్టరేట్ ప్రదానం

లింగాలఘనపురం, ఫిబ్రవరి 28 : మండలంలోని మాణిక్యపురానికి చెందిన జానపద, ఒగ్గు కళాకారుడు ఒగ్గు రవికి డాక్టరేట్‌తో పాటు బంగారు పతకం లభించింది.'ఒగ్గుకథ-నాటకీయ లక్షణాలు'అనే అంశంపై విస్తృత పరిశోధన చేసిన ఒగ్గు రవి హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయానికి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. దీనికి గవర్నర్ తమిళిసై అభినందనలు తెలిపి మంగళవారం రాత్రి నిర్వహించిన స్నాతకోత్సవంలో అందజేశారు. వీసీ ఆచార్య తంగడ కృష్ణారావు, రిజిస్ట్రార్ భట్టు రమేశ్, భాషాసాంస్కృతికశాఖ సంచాలకులు హరికృష్ణ పాల్గొన్నారు.

3న పల్స్ పోలియో

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 28 : వచ్చే నెల 3న జరిగే జాతీయ పల్స్‌పోలియోను విజయవంతం చేయాలని స్థానిక ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జనార్దన్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 7నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహిస్తామన్నారు. 4, 5 తేదీల్లో ఇంటింటి సర్వే చేపట్టి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తామన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ఎల్లయ్య(ఫైల్)

తరిగొప్పుల, ఫిబ్రవరి 28: అనారోగ్యాన్ని భరించలేక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని అంకుషాపూర్‌లో జరిగింది. ఎస్సై శ్వేత తెలిపిన వివరాల ప్రకారం.. అంకుషాపూర్‌కు చెందిన దేవరాజుల ఎల్లయ్య(53) కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ఉంటున్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఎల్లయ్య బుధవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. ఎస్సైని వివరణ కోరగా కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు రాలేదన్నారు.

అనాథ మృతదేహానికి దహన సంస్కారాలు

చిల్పూరు, ఫిబ్రవరి 28 : మండలంలోని వంగాలపల్లిలో అనాథగా జీవిస్తున్న రామోజీ పాండు అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. ఇతడికి కుటుంబ సభ్యులు, బంధువులు లేకపోవడంతో ఎంపీవో, వంగాలపల్లి స్పెషల్‌ఆఫీసర్ శ్రీపాద మధుసూదనాచారి, ఎంపీటీసీ పాశం శిరీషాసురేశ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు అరూరి ప్రణితాప్రదీప్‌కుమార్, కర్నెకంటి స్వప్నవెంకటేశ్ దహన సంస్కారాలు చేశారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

ఎగ్జిబిట్లను తిలకిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రాము

జనగామ, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్‌లో సెయింట్ మేరిస్ పాఠశాలలో ప్రిన్సిపాల్ జైమోన్ థామస్, సైన్స్ టీచర్ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వివిధ ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. రంగరాజు ప్రసాద్, జైపాల్‌రెడ్డి, రమణారెడ్డి, జ్యోతిలక్ష్మి, నరేశ్, సలీం, షబానా, శ్రీలేఖ, శైలజ, మౌనిక, అరుణ, రేవతి పాల్గొన్నారు. జనగామ సాన్ మారియా పాఠశాలలో సైన్స్‌డే నిర్వహించారు. కార్యక్రమంలో జనగామ సీఐ రఘుపతిరెడ్డి, పాఠశాల డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రదర్శనలను తిలకించి విద్యార్థినులను అభినందించారు. ప్రిన్సిపాల్ ఆంథోని, మేనేజర్ మధు పాల్గొన్నారు.

సైన్స్ సెమినార్ ప్రారంభం

జిల్లా కేంద్రంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ సెమినార్‌ను డీఈవో కే రాము ప్రారంభించారు. మూడురోజులుగా సైన్స్ క్విజ్ పోటీలు, టాలెంట్ టెస్టులు, సైన్స్ క్వెస్ట్-2024 గ్యాలరీ షో నిర్వహించారు. 450మంది విద్యార్థులు 20 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఏకశిల విద్యాసంస్థల సెక్రెటరీ చిర ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేవంలో డీఈవో రాము, ట్రస్మా రాష్ట్ర అడ్వైజర్ ఈ ప్రభాకర్‌రెడ్డి, రిటైర్డు కల్నల్ డాక్టర్ ఎం భిక్షపతి, పాఠశాల ప